ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


విజన్ ఆంధ్ర తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9440897445, 8074636674

శనివారం 11 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 19
Saturday 11 April 2026 | Vol.No 28 Issue No .19
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు



ఇస్లామాబాద్,ఏప్రిల్10 : అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి మిగతా 2లో..





## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్10 : తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం మిగతా 2లో..

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం,ఏప్రిల్10 : ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా
- మండిపడ్డ మంత్రి సీతక్క



భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్10 : అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, మిగతా 2లో..

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్10 : తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు.



అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్– తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు మిగతా 2లో..

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం



న్యూఢిల్లీ,ఏప్రిల్10 : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మిగతా 2లో..

## కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

**వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్**

హైదరాబాద్,ఏప్రిల్10 : కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక మిగతా 2లో..

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు



- ఇప్పడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,ఏప్రిల్10 : కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మిగతా 2లో..

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...


- మీతో కలిసి పని చేయమని చెప్పిండు
- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్



మిగతా 2లో..

## కేబినేట్ ఎజెండా ముందే లీక్

- కీలక అంశాలు సైతం ముందే వెల్లడి
- గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు
- సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత
- కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్
- జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం



అమరావతి,ఏప్రిల్10 : సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ మిగతా 2లో..

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

- క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు
- విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు
- విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు
- సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

అమరావతి,ఏప్రిల్10 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో దాదాపు 3 గంటలకు పైగా కేబినెట్ భేటీ కొనసాగగా.. ముఖ్యంగా రాజధాని మిగతా 2లో..

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం




విశాఖపట్నం,ఏప్రిల్10 : ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై మిగతా 2లో..

# కేబినెట్ ఎజెండా ముందే లీక్

అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశిరచారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో వివిధ శాఖల కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు. కార్యదర్శులు గతంలో స్జబెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశిరచారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు.

శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

**- రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం**
**- మరోమారు డిప్యూటీ ఛైర్మన్ అయ్యే అవకాశం**



న్యూఢిల్లీ,ఏప్రిల్10 : రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## హెచ్ఐవి రక్తం ఎక్కించిన ఘటన

**ఆత్మహత్య చేసుకున్న యువతి**

హైదరాబాద్,ఏప్రిల్10 : ప్రేమించిన అమ్మాయికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో సదరు యువతి రమణి(23) ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలోని తమ ఇంట్లో రమణి ఆత్మహత్యకు పాల్పడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి.. ఎదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. అయితే, సమీప బంధువైన మనోహర్‌తో ఆమెకు నిశ్చితార్థం చేశారు కుటుంబసభ్యులు. పెళ్లికి అంతా సిద్ధమైన తర్వాత వైద్య పరీక్షల్లో అతనికి ఎయిడ్స్ ఉందని తేలింది. దీంతో యువతి కుటుంబసభ్యులు మనోహర్‌తో పెళ్లికి నిరాకరించారు. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు తనను వివాహం చేసుకోవాలని రమణిని పలుమార్లు బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఈ ఏడాది మార్చి 11న ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి బలవంతంగా హెచ్ఐవీ రక్తాన్ని ఎక్కించాడు. అనంతరం మనోహర్ అక్కడ్నుంచి పారిపోయాడు. బాధిత యువతి విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పడంతో ఈ ఘటన సంచలనంగా మారింది. రమణి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మనోహర్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ ఉదంతం మొత్తాన్ని అవమానకరంగా భావించిన యువతి శుక్రవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుంది.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్స్ ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఏ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఏ ఎన్నుకునే అవకాశం ఉంది.

## కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్లు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తుతో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

గజ్వేల్,ఏప్రిల్10 : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌తో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరకి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి మంత్రి మండలి ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సమావేశంలో 16వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించిన పలు పెట్టుబడి ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడనున్నాయి. అదేవిధంగా, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో భాగంగా మూడు సంస్థల ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇక జోనల్ వ్యవస్థకు సంబంధించి కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. రాష్ట్ర పరిపాలనలో సమతుల్యత కోసం తీసుకునే చర్యలపై అధికారులు వివరాలు సమర్పించారు. పలు పరిశ్రమలు, సంస్థలకు భూ కేటాయింపుల విషయంలో కూడా కేబినెట్ అనుమతులు ఇచ్చింది. మొత్తం 60కి పైగా ఎజెండా అంశాలను పరిశీలించిన కేబినెట్, వాటిలో ముఖ్యమైన వాటికి ఆమోదం తెలిపింది. మొత్తానికి, ఈ కేబినెట్ సమావేశం రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే పలు నిర్ణయాలతో ముగిసిందని అధికారులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.36 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. తద్వారా 9.62 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. సమావేశం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. సత్యసాయి జిల్లాలో ఔట్‌సోర్స్ సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్టింగ్ సౌకర్యం రానుంది. సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, టీసీఎస్ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు. ఏపీఐఐసీ, రహేజా కార్ప్ సంస్థ మధ్య ఒప్పందంలో నిబంధనల సవరణకు ఆమోదం ఇచ్చారు.

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సంపాదకీయం

## మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉ న్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవుతాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగాచూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర)భారత వాతావరణ శాఖ (ఐఎండి) హైదరాబాద్ వారి సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నేటి నుండి 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజలు తగినంతగా ద్రవ పదార్థాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, ఉప్పు-చక్కెర ద్రావణం వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదన్నారు. ఇంటి వద్ద ఓఆర్ఎస్ తయారీ కోసం ఒక లీటర్ తాగునీటిలో ఆరు టీ స్పూన్లు చక్కెర, అరకప్పు టీ స్పూన్ ఉప్పు కలిపి బాగా కలపాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో తప్పనిసరిగా తమ వెంట తాగునీటిని తీసుకెళ్లాలని చెప్పారు. పుచ్చకాయ, ఖర్బూజ, కమలాలు, ద్రాక్ష, అనాసపండు, దోసకాయలలో నీటి శాతం అధికంగా ఉన్నందున ఇలాంటి సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలని సూచించారు.ఎండలో బయటకు వెళ్లేటప్పుడు సన్నగా ఉండే లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలని, తలకు గొడుగు, టోపీ, తువాలు వంటివి వినియోగించి ఎండ తగలకుండా చూసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించడం అవసరమని పేర్కొన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండి, గాలి సరఫరా ఉన్న చల్లని ప్రదేశాలలో ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయట పనులు చేసుకోవాలని, వంటగదిలో తగినంత గాలి ప్రసరణ ఉ ండేలా చూసుకోవాలని చెప్పారు. టీవీ, రేడియో, పత్రికల ద్వారా ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే నీడ పట్టున ఉండాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో వంట చేయడం కూడా తగ్గించాలని సూచించారు. మద్యం, టీ, కాఫీ, సోడా వంటి పానీయాలు, అధిక చక్కెర కలిగిన పానీయాలు తీసుకోకూడదన్నారు. అధిక ప్రోటీన్, ఉప్పు, మసాలా, ఆయిల్ ఉన్న ఆహారాలను తగ్గించి, సాధారణ ఆహారాన్ని తీసుకోవాలన్నారు.హీట్ వేవ్ కారణంగా వికారం, వాంతులు, వేడిగా మరియు పొడిగా ఉన్న చర్మం, శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ (104ఎఫ్) వరకు పెరగడం, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, మూర్చ, కండరాల బలహీనత, గుండె వేగంగా కొట్టుకోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. అలాగే గందరగోళం, ఆందోళన, అసహనం, అసమతుల్యత, ఫిట్స్, కోమా వంటి మానసిక మార్పులు కూడా కలగవచ్చని పేర్కొన్నారు. ఈ లక్షణాలలో ఏవైనా కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.అధిక మాంసకృతులు కలిగిన ఆహారాన్ని తినవద్దన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ద్రావణాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉ ంచిందని తెలిపారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పని ప్రదేశంలో యజమానులు తమ కార్మికుల కోసం చల్లని తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అదనపు కార్మికులను తీసుకుని ఉన్న కార్మికులపై పని భారాన్ని తగ్గించవచ్చన్నారు. గర్భిణీ కార్మికులు, అనారోగ్యంతో ఉన్న కార్మికులు వేడిలో పనిచేయడం గురించి వైద్యులతో చర్చించాలన్నారు. అస్వస్థతకు గురైన వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు.వడదెబ్బకు గురైన వారికి శరీర ఉష్ణోగ్రత పెరగడమే కాక ఆందోళన, కండరాల బలహీనత, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం, వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఎండలో పనిచేయకూడదన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి, నీటితో శరీరాన్ని తుడవాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తులకు చికిత్స అందించేందుకు 108 కు ఫోన్ చేయవచ్చన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున సంబంధిత శాఖల అధికారులు వైద్య సేవలు అందిస్తారన్నారు. జిల్లావాసులు ఈ సలహాలు, సూచనలను పాటించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి

## అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర)ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకే కాక శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ దోహదపడుతున్నందున ప్రతి మనిషి జీవితంలో నిత్యం యోగ చేయడాన్ని ఒక భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి, ఆయుష్ దినోత్సవ సంబరాల్లో ఉదయం గద్వాల ఐడిఓసి గార్డెన్ లో యోగ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కానుక యోగ అని, అనేక దేశాల ప్రజలు యోగను సాధన చేస్తుండడం మనకెంతో గర్వకారణం అన్నారు. యోగ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా ఏటా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోందన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉ ందన్నారు. యోగ శిక్షకులు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ యోగను సాధన చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఆరేళ్ల చిన్నారి రష్విక చేసిన సూర్య నమస్కారాలు, యోగసనాలు అకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు, డిపిఓ శ్రీకాంత్, సర్వే ఏడి నూకరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, యోగ శిక్షకులు, వైద్యాధికారులు, పలువురు వైద్యులు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ



జెడ్పీటీసీ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ఏడీఏ, జిల్లా మార్క్ఫెడ్ అధికారి, పి ఏ సి ఎస్ సెక్రటరీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గద్వాల ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర)యాసంగి సీజన్ 2025-26 కు సంబంధించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గద్వాల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, మల్దకల్, ధరూర్, గట్టు, కేటి దొడ్డి మండలాల రైతుల కోసం ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయబడినట్లు పేర్కొన్నారు. రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ. 2400/- చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.ఒక ఎకరాకు 25 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయబడునని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావడానికి ముందు టోకెన్ తీసుకోవాలని సూచించారు.రైతులు తీసుకురావలసిన పత్రాలు:ఎ. ఈ. ఓ. ధ్రువీకరణ పత్రము పట్టాదారు పాసు బుక్ జిరాక్స్‌ఆధార్ కార్డు జిరాక్స్‌బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ (రైతుబంధుకు లింక్ చేయబడినది) ఈ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సూచించారు.ఈ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి మార్కెట్ యార్డ్ చైర్మన్,, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మాజీ

# సమాజ సేవలో ముందుండాలి

## ధన్ పాల్ లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే...



నిజామాబాద్ ఏప్రిల్10 :( విజన్ ఆంధ్ర ) సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. ధన్ పాల్ లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పీఎల్ఎంఎస్ పెట్రోల్ బంక్ ఎదురుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నగరవాసుల సౌకర్యార్థం అంబలి పంపిణీ చేస్తున్నామన్నారు. ఎండ దెబ్బ, వేడి నుంచి అంబలి ఉ పశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. కేంద్రాన్ని గత 12 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని, నాలుగేళ్లుగా తమ ట్రస్ట్ సహకరిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఆసరాగా ఉ ంటుందనే ఉద్దేశ్యంతో అంబలి పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబలి కేంద్ర ప్రతినిధి పార్శి రమేష్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీ నారాయణ, బట్టు రాఘవేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, మల్కాయి మహేందర్, మఠం పవన్, మల్లేష్ యాదవ్, కల్పె అర్చన చిరంజీవి, ఎర్రం ప్రభాకర్, గజవాడ ఆగమయ్య, మంచొల్ల రామస్వామి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ పనితీరును పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 10 :( విజన్ ఆంధ్ర) మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. దీని పనితీరు, ప్రయోజనాల గురించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిట్టచివరన ఉండే ఆవాసాలకు కూడా తాగునీరు చేరుకునేందుకు ఈ విధానం దోహదపడుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతగిరి, పోచారం గ్రామాలకు సైతం తాగునీటి సరఫరా కోసం ఇదేతరహా ఏర్పాట్లు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా అయ్యేలా పక్కాగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ లు రాకేష్, స్వప్న తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదవ సంఘం అధ్యక్షుడు



లింగాల గణపురం ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర )జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో ఎలబోయిన ఓదమ్మ-పోశయ్య ఏకైక పుత్రికకు కళ్లెం గ్రామ యాదవ సంఘ అధ్యక్షుడు కొండబోయిన సత్తయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు యువజన సంఘ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఐకమత్యం కోసం ఆలయానికి వెళదామని సంకల్పం తీసుకుందాం



హైదరాబాద్ :- ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రతీ శనివారం రోజున మేము స్నేహితులం ఆలయంలో కలుద్దామని నిర్ణయించుకున్నాం.ఎలాగయితే క్రైస్తవులు ఆదివారం చర్చికి వెళ్తారో, అలాగే ముస్లింలు శుక్రవారం మసీదుకు వెళ్తారు. అదే విధంగా ప్రతి హిందువు శనివారం ఆలయానికి వెళ్లే అలవాటు చేసుకుందాంమనము ఎప్పుడూ ఫిర్యాదు చేస్తుంటాము, హిందువులు హిందువుల కోసం నిలబడరని. వారానికి కనీసం ఒకసారి అయినా ఒకరికొకరం కలుద్దాం. భక్తితో పూజలు చేద్దాం, ఆలయాలను శక్తి, ఐక్యత కేంద్రాలుగా మార్చుకుందాం. ప్రతి శనివారం సాయంత్రం 7:00 నుంచి 7:30 వరకుమీరు ఎక్కడ ఉన్నా అక్కడ దగ్గరలోని ఆలయానికి చేరుకోండి.అది హారతి సమయం. ఇంట్లో ఉంటే ఇంటి దగ్గరలోని ఆలయానికిదుకాణంలో ఉంటే దుకాణం దగ్గరలోని ఆలయానికిఆఫీసులో ఉంటే ఆఫీస్ దగ్గరలోని ఏదైనా ఆలయానికిశనివారం 7:00 నుంచి 7:30 వరకు ఆలయానికి తప్పకుండా వెళ్లండి.ఒక్కసారి ఊహించండి భారతదేశంలో లక్షలాది ఆలయాలు ఉ న్నాయి.ప్రతి ఆలయంలో 50 నుంచి 100 మంది కలిసి,శంఖనాదం, గంటనాదం, హారతి ధ్వని ఒకేసారి వినిపిస్తే,ప్రతి శనివారం సాయంత్రం 7 గంటలకు మొత్తం భారత్ భక్తి నాదంతో మార్మోగుతుంది. ఈ నాదం ఇలా కొనసాగితే,దాని ప్రభావం ప్రపంచమంతా వ్యాపిస్తుంది అది మన ఐకమత్యానికి దీర్ఘకాల ప్రతీకగా ఉంటుంది.నమ్మండి ఇది నిజం ఈరోజు ఉన్న సమస్యలన్నీ కర్పూరంలా కరిగిపోతాయి,హిందువులు ఇంత పెద్ద సంఖ్యలో, ప్రతి వారం ఆలయానికి రావడం ప్రారంభిస్తే అప్పుడు ఎవరూ హిందువులను ఎగతాళి చేసే ధైర్యం చేయ్యరు. మీకు సాధ్యమైతే భార్య పిల్లలను కూడా తీసుకెళ్లండి.ఈ విధంగా ప్రతి శనివారం ఆలయానికి వెళ్లడం వల్ల,చుట్టుపక్కల వారు మిమ్మల్ని గుర్తిస్తారు, సంబంధాలు పెరుగుతాయి, సమాజం ఐక్యతతో బలపడుతుంది.అందరం ఈరోజే ఒక దృఢ సంకల్పం తీసుకుందాం ప్రతి శనివారం సాయంత్రం 7:00 నుంచి 7:30 వరకు తప్పకుండా ఆలయానికి వెళదామని, మన కోసం మాత్రమే కాదు,మన సమాజం, మన కుటుంబం, మన భద్రత కోసం. గుర్తుంచుకోండి, ఇది ఇప్పుడు చాలా అవసరం. మనము దీనిని నిర్లక్ష్యం చేస్తే,ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎంత త్వరగా మనం ప్రారంభిస్తామో అంత త్వరగా మనం ఐక్యతలో బలపడతాం. గుర్తు ఉంచుకోండి నేను హిందువు అని గర్వాంగా చెప్పండి.

# మిఠాయి ప్రసాద్ వీరకుమార్ కు పీహెచ్డీ డాక్టరేట్


సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 10)జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా మాస్ మీడియా అధికారిగా పనిచేస్తున్న మిఠాయి ప్రసాద్ వీరకుమార్ పీహెచ్డీ డాక్టరేట్ సాధించారు. గ్రామీణ వసతుల వద్ద పరిశుభ్రతపై, ప్రజలు త్రాగే నీరు కలుషితం అయినప్పుడు ఆర్థిక, సామాజిక మరియు ఆరోగ్యపరంగా కలిగే సమస్యలపై అధ్యయనం చేసి తన పరిశోధన వ్యాసాన్ని ద్రవిడియన్ యూనివర్సిటీ, కుప్పం వారికి సమర్పించారు. ఈ పరిశోధనకు ఎస్.వి. యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ రెడ్డి గారు గైడ్ మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీవాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శశాంక్, డాక్టర్ నాగ నిర్మల, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది మిఠాయి ప్రసాద్ వీరకుమార్ను అభినందించారు.

# అక్రిడిటేషన్ దరఖాస్తుల్లో సవరణకు అవకాశం ఇవ్వాలి: కలెక్టర్‌కు వినతి



నిర్మల్:ఏప్రిల్ 10:విజన్ ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే సమయంలో జర్నలిస్టులు తమ పేర్లు, ఇతర వివరాలను నమోదు చేయడంలో లేదా పత్రాలను అప్‌లోడ్ చేయడంలో కొన్ని చిన్నపాటి పొరపాట్లు దొర్లుతున్నాయని, అయితే ఒకసారి దరఖాస్తును 'సబ్మిట్' చేసిన తర్వాత వాటిని సరిదిద్దుకోవడానికి పోర్టల్‌లో ఎటువంటి 'ఎడిట్' ఆప్షన్ లేకపోవడం జర్నలిస్టులకు ఇబ్బందిగా మారిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.కేవలం చిన్నపాటి క్లరికల్ తప్పుల వల్ల అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని, దీనివల్ల వందలాది మంది జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు వివరించారు. ఈ విషయాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి, పోర్టల్‌లో దరఖాస్తులను ఎడిట్ లేదా రివ్యూ చేసుకునే సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తవుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ యూనిట్ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికిమల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శ



మల్కాజిగిరి, ఏప్రిల్ 10,(విజన్ ఆంధ్ర): కాకతీయ నగర్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి గారి తండ్రి నరసింహా రెడ్డి (నరసింహానంద స్వామి) ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం మృతుని నివాసానికి వెళ్లి, కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరినియోజకవర్గ ఇన్చార్జ్ బద్దం పరుశురాం రెడ్డి సీనియర్ నాయకులు ఏకే మురుగేష్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, ఫరీద్,పేపర్ శీను, అజయ్, వెంకటేష్ చారి, మల్లేష్ చారి, వినీత్, అరుణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# మరోసారి గురుకుల ప్రవేశ పరీక్షలలో కిన్నెరపల్లె విద్యార్థుల మెరుపులు



బజార్హత్నూర్ ,ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజారుహత్నూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కిన్నెరపల్లె విద్యార్థులు ఇటీవల ప్రకటించిన గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష లలో ఉన్నత ప్రతిభ కనబర్చి సీట్లు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా సీట్లు పొందిన విద్యార్థులు వాగ్మారె దివ్య, హృష్ణాలే భాగ్యశ్రీ, సూర్యావంశీ రూపాలి మరియు హరిగిలే సుమిత్ లను పాఠశాల ఉపాధ్యాయులు గంద్రత్ శ్రీనివాస్, కాంబ్లే విజయ్ కుమార్, తోటి విద్యార్థులు మరియు గ్రామస్తులు అభినందించారు.

# నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా

భూపాలపల్లి జిల్లా 10 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు తేదీ 15 4 2026 రోజున జిల్లా సమీకృత కార్యాలయ లో (IDOC) రూమ్ నెంబర్ ఖీ3 నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్యామల తెలిపారు. వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు భూపాలపల్లి జిల్లాలోని పనిచేయుటకు ఉద్యోగాల ఎంపిక జాబ్ మేళా నిర్వహించబడును అన్నారు. అభ్యర్థుల వయసు 18 నుండి 35 సంవత్సరాల గల నిరుద్యోగ యువకులు అర్హులు పూర్తి వివరములు అర్హత ఆసక్తిగల యువకులు విద్యార్హత సర్టిఫికెట్లు ఆధార్ కార్డు పాన్ కార్డు మరియు బ్యాంకు పాస్బుక్ డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్ కాపీలతో సమీకృత కార్యాలయం నందు 154 2026 రోజున ఉదయం 11 గంటల నుండి జాబ్ మేళా జరుగును కావున యువకులు హాజరు కావలసిందిగా కోరారు మరెన్ని వివరాల కోసం సెల్ నెంబర్ 9 7010 78288 లో సాంప్రదించగలరని అన్నారు.

# అసత్యపు ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం దావ వేస్తా

## 8వ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్




నిజామాబాద్ ఏప్రిల్10:( విజన్ ఆంధ్ర)అసత్యపు ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం దావ వేస్తానని, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగి నాపై తప్పుడు కేసు నమోదు చేశారని కార్పొరేటర్ మఠం పవన్ ఆరోపించారు. నిజామాబాద్ శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో సేవ చేస్తూ, ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచానన్నారు. నా గెలుపును ఓర్వలేక కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతే కాకుండా ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ లో తనపై మంగళవారం కేసు నమోదు చేశారన్నారు. 8 వ డివిజన్ ప్రాంతంలో బిల్డర్ రోడ్డును ఆక్రమించుకొని ర్యాంపు నిర్మాణాన్ని చేపట్టడంతో ఈ విషయంపై నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో నన్ను అవమానించాలనే ఉద్దేశంతో నాపై తప్పుడు కేసు పెట్టించడం జరిగిందని పవన్ ఆరోపించారు. ఈ తప్పుడు ఫిర్యాదుకు ఐదవ టౌన్ ఎస్ఐ వత్తాసు పలుకుతూ నాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని కార్పొరేటర్ విమర్శించారు. దీనిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు ఫిర్యాదు చేశానన్నారు.. ఈ అక్రమ కేసు నమోదు వెనుక అధికార పార్టీ నాయకులతోపాటు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్, మరొక వ్యక్తి పాత్ర ఉందన్నారు. అక్రమంగా భవనం కడితే నోటీసు ఇవ్వడం జరిగిందని, తాను డబ్బులు తీసుకున్నట్లు ఆధారాలతో చూపిస్తే దేనికైనా సిద్ధమని, ప్రజల పక్షాన ఉండి సేవ చేస్తే తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. డివిజన్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి అయ్యేలా పని చేస్తున్నానని, అబద్ధపు మాటలు చెబుతూ నాపై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని అన్నారు.సాక్షాలు ఉంటే చూపించాలని, లేని పక్షంలో వారిపై కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఆదిలాబాద్ ఆణిముత్యం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే సైనికుల త్యాగాన్ని తన అక్షరాల్లో అద్భుతంగా ప్రతిబింబించిన ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి కాంబ్లే రిషాంత్ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. కేంద్ర రక్షణ శాఖ నిర్వహించిన ప్రతిష్టాత్మక 'వీరగాథ 5.0' పోటీలలో అతను తన ప్రతిభను చాటుకొని జిల్లా కీర్తిని దేశవ్యాప్తంగా చాటాడు. గాదిగూడ మండలం బుద్ధమహర్ గూడ అనే మారుమూల గ్రామానికి చెందిన రిషాంత్, సైనికుల వీరత్వాన్ని హృదయాన్ని కదిలించేలా కవిత్వంగా ఆవిష్కరించాడు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో వచ్చిన ఎంట్రీలలో అతని కవితలు ప్రత్యేకంగా నిలిచాయి. అతని ప్రతిభను గుర్తించిన కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి స్వయంగా అభినందిస్తూ ప్రశంసా పత్రంతో పాటు మెడల్‌ను అందజేశారు. జాతీయ స్థాయిలో మెరిసిన రిషాంత్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"మారుమూల గ్రామం నుండి వచ్చిన విద్యార్థి జాతీయ వేదికపై గుర్తింపు పొందడం జిల్లాకే గర్వకారణం. రిషాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, డి ఈ ఓ రాజేశ్వర్, అధికారులు అజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ 271వ జయంతిని పురస్కరించుకుని 'ప్రపంచ హోమియోపతి దినోత్సవ' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయుష్ వైద్య విధానాలైన హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, యోగా ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎలోపతి మందుల వల్ల దుష్ప్రభావాలు ఎదుర్కొనే వారికి హోమియోపతి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయమని ఆయన వివరించారు. ఈ వైద్యంపై తనకున్న నమ్మకాన్ని పంచుకుంటూ, తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిమ్స్‌లో అందుబాటులో ఉన్న టిఫా స్కాన్, రెగ్యులర్ చెకప్‌లను వినియోగించుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువుల జననానికి బాటలు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందుబాటులో ఉంచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ దవాఖానాలు, బస్తీ దవాఖానాల ద్వారా అందుతున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక శాంతినగర్ లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన గోదామును సందర్శించి, యంత్రాల భద్రతను, నిల్వ గదుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాముకు వేసిన సీళ్లను, రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్.. భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. గోదాం పరిసరాల్లో నిరంతరం పహారా ఉండాలని, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వర్షం కారణంగా తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోపల ఉన్న యంత్రాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ముధోల్:10ఏప్రిల్:విజన్ ఆంధ్ర.ముధోల్ మండల కేంద్రంలో వివిధ అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ది దారులకు మంజూరైన చెక్కులను బీజేపీ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కోసం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరయ్యేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఎస్. పీరాజీ రూ. 40500, ఇర్ఫాన్ బేగం రూ. 1500, హరి ప్రతిభ రూ. 7000, ఊరేకర్ సురేఖ రూ. 13500, ఎస్. సంజయ్ రూ. 90000,సంజయ్ రూ. 166250, ఖలీద్ హైమద్ ల కు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్,వర గంటి జీవన్, సంగోల్ల సాయి నాథ్ తో పాటు తదితరులున్నారు

# నిర్మల్ జిల్లాలో ఇసుక మాఫియాకు చెక్

జిల్లాలో ఇసుక దందా పై విస్తృత తనిఖీలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు
ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము
ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతాం
జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక



నిర్మల్ :ఏప్రిల్ 10:విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా మరియు అక్రమ నిల్వలను పూర్తిగా అరికట్టేందుకు అత్యంత కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత వారం రోజులుగా జిల్లాలోని సారంగపూర్, లోకేశ్వరం, బాసర, భైంసా,భైంసా రూరల్, లక్ష్మణచందా మండలాల పరిధిలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా రైడ్లు నిర్వహించి, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటూ, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. అక్రమంగా ఇసుకను నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా భైంసా పట్టణ ప్రాంతంలో అక్రమ ఇసుక కుప్పల మీద భైంసా ఇన్స్పెక్టర్ భైంసా తహసీల్దారు గారికి లేఖ రాసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సారంగాపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 ట్రాక్టర్ల ఇసుక డంప్ తో పాటు ఇసుక జీజదీ సీజ్ చేసి, కేసు పెట్టడం జరిగింది. వీటితో పాటు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పరంగా 2 కేసులు,లోకేశ్వరం పరిధిలో 13 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేయడం జరిగింది. బాసర మండల పరిధి లో 2 కేసులు నమోదు చేసి,50 టన్నుల ఇసుక,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 టిప్పర్ వాహనాలను,2 మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది. ఇసుక స్మగ్లింగ్‌ను అలవాటుగా చేసుకున్న హాబిచువల్ నేరస్థులపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ,జిల్లాలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ యాక్ట్ (ాణ ాూ) కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటికే పలువురు అనుమానితులపై డేటా సేకరణ, వారి గత చరిత్ర విశ్లేషణ జరుగుతుండగా, అవసరమైన సందర్భాల్లో కఠిన నిర్బంధ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ..."ఇసుక అక్రమ రవాణాను నిర్మల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తుంది. నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం, భూగర్భ జలాల స్థాయి పడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నాము," అని స్పష్టం చేశారు. అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని, అవసరమైతే వారి పై పీడీ యాక్ట్ కింద నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది
అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్
తమ్మినేని వీరభద్రం.

ఖమ్మం బ్యూరో.ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర)సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లినంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కొల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మదుపల్లి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు కొత్తూరి రవీందర్



భూపాలపల్లి జిల్లా (చెల్పూర్). 10 ఏప్రిల్ విజన్ ఆంధ్ర భూపాలపల్లి జిల్లా గణపూరు మండలం చెల్పూరు కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ చెల్పూరు ఆర్టిజర్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల రక్తాన్ని చెమటగా మార్చి మనకు కరెంటు వెలుగులిస్తున్నారు. ఇందులో పని చేసే వాళ్ళు పేద బడుగు బలహీన వర్గాలు బీసీ ఎస్సీ ఎస్టీలే ఉండడం వల్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ఈ దీ=వా దీజీు కాంగ్రెస్ పార్టీలు మనలను ఓట్ల యంత్రాలుగా చూస్తున్నాయి ఆర్టిజన్ కార్మికుల కార్మికులతో ఓట్లు వేయించుకున్న స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారిపట్ల నిర్లక్ష్య ధోరణి వహించడం ఆర్టిజన్ కార్మికులే అండగా ఉండి నిన్ను గెలిపించారు కనీసం వారి గురించి అసెంబ్లీలో మాట్లాడకపోవడం సిగ్గుమాలిన చర్యని సందర్భంగా అన్నారు. అంతేకాకుండా ఆర్టిజన్ కార్మికులు సమ్మె చేస్తే వాళ్ళ మెడికల్ హెల్త్ కార్డును రద్దు పరచడం ప్రభుత్వంది దుర్మార్గమైన చర్య అంతేకాకుండా పాఠశాలలు వెళ్తున్న ఆర్టిజన్ కార్మికుల పిల్లలను ఆ వాళ్ళ అడ్రాసులు తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు వాళ్ళను స్కూలుకు రాకుండా చేద్దామని ప్రయత్నం చేస్తున్నారు దీన్ని వెంటనే వెనుక తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అంతే కాకుండా ఆర్టిజన్ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు మరి అవి సాధించేవరకు ధర్మ సమాజ్ పార్టీ & బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ వారి వెంట ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ రమేష్ కనకం మల్లన్న బొట్ల స్వామి శీలపాక హరీష్ మంతెన రాకేష్ రేణుకుంట్ల మహేష్, కార్మికులు

# జిల్లా కోర్టులో... ఒక స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌లు/సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌ల పోస్టుకు నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానం

మల్కాజిగిరి, ఏప్రిల్ 10,( విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జడ్జి యూనిట్‌లో మార్నింగ్ కోర్టులకు అధ్యక్షత వహించడానికి ఎ×× రెండవ తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ స్టేషన్‌లో ఒక (1) స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌లు/సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌ల పోస్టుకు నియామకం కోసం, ప్రిన్సిపల్ జిల్లా సెషన్ జడ్జి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి , కుషాయిగూడ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు వారానికి 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం వరకు) ఉదయం 7.30 నుండి 10:30 వరకు కోర్టులను నిర్వహిస్తారని, వారికి నెలకు రూ. 45,000/- ఏకీకృత గౌరవ వేతనం, రూ. 5000/- (ప్రయాణ భత్యం) చెల్లించబడుతుంది. నియమించబడిన ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/రెండవ తరగతి ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ల పదవీకాలం ఒక సంవత్సరం ఉంటుంది. నోటిఫికేషన్, నిర్దేశిత దరఖాస్తు ఫారమ్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టుల వెబ్‌సైట్: districts.ecourts.gov.in/medchal నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అర్హులైన అభ్యర్థుల నుండి అన్ని విధాలా పూర్తి చేసిన దరఖాస్తులను వాటికి జతచేసిన అనుబంధ పత్రాలతో పాటు, రెండు ప్రతులుగా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్ జడ్జి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి , కుషాయిగూడ కార్యాలయానికి ఈ నెల 17 వ తేది సాయంత్రం 5 గంటలలోపు పంపాలి. ఈ దిగువ తెలిపిన అర్హతలు కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత ఉద్యోగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉన్నత న్యాయ సేవ లేదా రాష్ట్ర న్యాయ సేవలో ఏదైనా పదవిని నిర్వహించి పదవీ విరమణ చేసి ఉండాలి లేదా రాజీనామా చేసి ఉండాలి, లేదా ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్/తెలంగాణ జ్యుడిషియల్ మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లో హెడ్ క్లర్క్ / జిల్లా మున్సిఫ్ కోర్టు సూపరింటెండెంట్ హోదాకు తక్కువ కాని పదవిని నిర్వహించి, లా డిగ్రీని కలిగి ఉన్నవారు



లేదా ఆంధ్రప్రదేశ్/తెలంగాణ హైకోర్టు సర్వీసులలో సెక్షన్ ఆఫీసర్ మరియు అంతకంటే పై స్థాయి పదవిని నిర్వహించి, లెవ్ డిగ్రీ లేదా

బార్‌లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా ప్రాక్టీస్ చేస్తున్న మరియు 45 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రాక్టీస్ చేయని న్యాయవాది లేదా న్యాయశాస్త్ర పట్టా కలిగి ఉన్న లేదా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే క్రిమినల్ జ్యుడిషియల్ టెస్ట్ (భారత శిక్షా స్మృతి మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌తో కూడిన పూర్తి పరీక్ష)లో ఉత్తీర్ణులైన మరియు తన సర్వీసు కాలంలో కనీసం మూడు సంవత్సరాల పాటు మేజిస్టీరియల్ అధికారాలను వినియోగించిన ఏదేని విశ్రాంత గెజిటెడ్ అధికారి. తగిన పదవీ విరమణ పొందిన న్యాయాధికారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

01.01.2026 నాటికి 65 సంవత్సరాల వయస్సును చేరుకోవడానికి కనీసం రెండు సంవత్సరాల సమయం ఉన్నవారు.

2. అనర్హతలు: ప్రాక్టీసింగ్ అడ్వకేట్ లేదా

ఏదైనా రాష్ట్ర లేదా స్థానిక అధికార సంస్థలో సభ్యుడైన వ్యక్తి, లేదా

రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు సభ్యుడు లేదా

రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక సంస్థ కింద పదవిని నిర్వహించి, దుష్ప్రవర్తన కారణంగా సర్వీసు నుండి తొలగించబడిన లేదా తీసివేయబడిన లేదా ఏదైనా ఇతర ప్రధాన శిక్షకు లోబడి నిర్బంధంగా పదవీ విరమణ చేసిన వ్యక్తి, లేదా

నైతిక దుష్ప్రవర్తనకు సంబంధించిన నేరానికి గాను కోర్టుచేత దోషిగా నిర్ధారించబడి, శిక్ష విధించబడిన వ్యక్తి లేదా నైతిక పతనానికి సంబంధించిన ఏదైనా నేరంపై అభియోగాలు ఎదుర్కొంటున్న మరియు విచారణలు పెండింగ్‌లో ఉన్న వ్యక్తి: లేదా

దివాలా తీసిన వ్యక్తిగా లేదా విడుదల కాని దివాలాదారుగా తీర్పు పొందిన వ్యక్తి లేదా

ఒక కాంట్రాక్టర్ లేదా వ్యాపారవేత్త లేదా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం కోసం కొనసాగుతున్న కాంట్రాక్టు లేదా ఏదైనా పనిలో ఆసక్తి ఉన్న వ్యక్తి అర్హులు కారని స్పష్టం చేసారు.

ఈ నోటిఫికేషన్‌కు ముందు అందిన దరఖాస్తులు/గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు పరిగణించబడవు.

3. ప్రత్యేక మేజిస్ట్రేట్‌ల అధికారాల రద్దు:

నియామకంపై మరియు సేవలో ఉన్నప్పుడు, ప్రధాన న్యాయాధికారి యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా వరుసగా మూడు కోర్టు సిట్టింగ్‌లకు హాజరు కానట్లయితే, రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌లు/ప్రత్యేక న్యాయాధికారులకు సంక్రమించిన అధికారాలను రద్దు చేయవచ్చు అని తెలిపారు.

రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు 65 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత స్వయంచాలకంగా తొలగించబడతాయి.

4. దరఖాస్తు మరియు ఇతర సమాచారం:

నియామక అధికారి ఎటువంటి కారణం చెప్పకుండా నోటిఫికేషన్‌ను రద్దు చేసే హక్కును కలిగి ఉంటారు.

నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థి చేసే ప్రయాణానికి ఎలాంటి ప్రయాణ భత్యం చెల్లించబడదని వివరించారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణలపై అధికారుల కొరడా

## సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ నుండి నేరేడ్ మెట్ ఓల్డ్ పిఎస్ వరకు ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు

### తాత్కాలిక షెడ్లు జేసీబీలతో కూల్చివేత

మల్కాజిగిరి, ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసీ , ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు శుక్రవారం ఉదయం మల్కాజిగిరి మినీ ట్యాంక్ బండ్ నుండి నేరేడు మెట్ ఓల్డ్ పిఎస్ వరకు ఫుట్పాత్ ఆక్రమణలను, మున్సిపల్ అధికారులు పోలీసుల సహకారంతో తొలగించారు. శాశ్వత దుకాణాల ఆక్రమణలు, తాత్కాలిక షెడ్లను జేసీబీలతో కూల్చివేశారు. ఫుట్‌పాత్ ఆక్రమించిన నిర్మాణాలను తొలగించారు. గట్టి పోలీస్ బందోబస్తు మధ్య, అధికారులు ఈ ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలను ఉపేక్షించబోమని, రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారి శ్రీనివాసరావు



హెచ్చరించారు. రోడ్డును ఆక్రమించి డబ్బాలు, షెడ్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా ఉపయోగించు కునేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఇలాంటి ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిరంతరం కొనసాగు తుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాదచారుల సురక్షిత ప్రయాణానికి ఆటంకం కలిగిస్తున్న ఇలాంటి ఆక్రమణలపై చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపు జరుగుతోంద న్నారు. ఇతర రద్దీ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఉన్న డబ్బాలు, షెడ్లు, అక్రమ నిర్మాణాలను తొలగించా మని ఆయన తెలిపారు. ఫుట్‌పాత్ ఆక్రమణల వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తోందని, ఇది తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలకు, ప్రమాదాలకు దారితీస్తుందన్నారు.

# ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో ఘనంగా అన్యువల్ డే సెలబ్రేషన్స్



జనగామ, ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర ): జనగాం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో అన్యువల్ డే సెలబ్రేషన్స్ ను కాలేజీ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ మాజీ మార్కెట్ చైర్మన్ మరియు ఎస్ ఆర్ డిగ్రీ కాలేజీ చైర్మన్ బాలేదే సిద్ధి లింగం, కాలేజీ కరస్పాండెంట్ చంద్రగిరి స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి సీతారాం, కాలేజీ డైరెక్టర్స్ స్టాఫ్ పాల్గొన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో, సంప్రదాయం నృత్యాలతో అలరించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 10: ( విజన్ ఆంధ్ర)ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈహొ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని, నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయనిహొ ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈహొచలివేంద్రంహొదాహొర్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినదించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని మరియు బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని .చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాలహొ గొప్పదని .వేసవి కాలంలో .ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచిహొ కార్యక్రమం అనిహొ ఈసందర్భంగా చలిహొ వేంద్రం ఏర్పాటుహొ చేసిన నిర్వాహకులు మారేళ్ల శ్రీనివాసరావు ని ఈ సందర్భంగా అభినందించారు అందరూ స్వచ్చందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్ రెడ్డి, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, గోపాల్ మున్నా ,గుడ్ల శ్రీనివాస్, కాజా, నాగరాజు, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగస్వాములు కావాలి

## సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లతో భేటీలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, ఏప్రిల్ 10 :( విజన్ ఆంధ్ర) వివిధ వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో సమాచారం చేరడంలో సామాజిక మాధ్యమాలు ఎంతో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు కూడా సంక్షేమ పథకాల అమలులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పురస్కరించుకుని చేపట్టనున్న కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో నిజామాబాద్ జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల సేవలను వినియోగించుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం వారితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా



గణనీయమైన సంఖ్యలో ఫాలోవర్లు కలిగి ఉన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు ఎంతో ఉత్సాహంతో తరలివచ్చి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మానవీయ కోణంలో, శాస్త్రీయ దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు, ప్రజోపయోగ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు, సబ్సిడీపై వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, వడ్డీ లేని రుణాలు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇంటర్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేయనుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం కూడా అమలు కానుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగస్వాములై వాటి విజయవంతానికి తోడ్పాటును అందించాలని కోరారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఉద్దేశించిన అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని తమదైన శైలిలో ప్రజకు చేరవేయాలని, తద్వారా ప్రమాదాల నియంత్రణకు దోహదపడిన వారు అవుతారని అన్నారు. ఈ నెల 13న గ్రామ పంచాయతీల స్థాయిలో జరిగే గ్రామ సభలతో పాటు, 16న జరిగే మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలలో పాల్గొని ప్రజలను చైతన్యపర్చాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములయ్యే సామాజిక మాధ్యమకర్తలకు జిల్లా యంత్రాంగం తరపున తప్పనిసరిగా తగిన గుర్తింపును అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, డీఈఓ అశోక్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ సమీక్ష



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 10: (విజన్ ఆంధ్ర) అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలుసైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ ఈరోజు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమైన నిర్ణయాలుఇంజనీరింగ్ విభాగం: 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి. పార్కులు & క్రీడలు: అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి. టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని వీజీ= బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జీమీఖ అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు. జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి. ట్రాఫిక్ & నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి. ఫిర్యాదుల పరిష్కారం (Grievances): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ం మరియ ాజు అని విభాగాల అధికారులు హాజరయ్యారు

# అల్వాల్ ఎంటమాలజి విభాగం ఆధ్వర్యంలో 'ఫ్రై డే...డ్రై డే' ర్యాలీ





అల్వాల్, ఏప్రిల్ 10,( విజన్ ఆంధ్ర):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజులలో భాగంగా శుక్రవారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం నుండి ఈ సేవ వరకు అల్వాల్ ఎంటమాలజి విభాగం ఆధ్వర్యంలో ఫ్రై డే...డ్రై డే కార్యక్రమంలో భాగంగా దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు మాట్లాడుతూ... ఫ్రైడే డ్రై డే గా పాటించాలని సూచించారు. ప్రతి రోజు జీహెచ్ఎంసీ సిబ్బంది 10 ,15 కాలనీలలో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవా లని, దోమతెరలు వాడాలని, నిమ్మగడ్డి,తులసి మొక్కలను ఇంట్లో పెంచుకోవడం, సహజ సిద్ధమైన యూకలిప్టస్ ఆయిల్ స్ప్రే చేయడం, దోమలను నివారణకు దోహద పడుతుందని డిసి బోగేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సత్యనారాయణ, ఏఈ సమీర్, సూపర్వైజర్లు ఎం కె వేలు, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాలు పారిదర్శకంగా జరగాలి

## ఎం పీ డీ వో తాళ్లూరి రవి



జూలూరుపాడు ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీ లో ఈ రోజు ఎం పీ డీ వో తాల్లూరి రవి, ఏ పి ఓ రామారావు సర్పంచ్ లాకావత్ రెడ్డి నాయక్. ఉపసర్పంచ్ గుగులోత్ భీక్కులాల్, పంచాయతీ కార్యదర్శి బి. జ్యోతి, టీ ఏ జోధాబాయి ఫీల్డ్ అసిస్టెంట్ మూడు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మేట్లకు మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి మేట్లు 50 మందికి కనీసం 30 మంది అయినా తీసుకొని రావాలని మీ గ్రూప్ సభ్యులు లో రైతులు ఉంటే వాళ్ళ పొలాల్లో పనులు గుర్తించి ఈ రోజు సాయంత్రం కల్లా ఇవ్వాలని మేట్లుకు సూచించడం జరిగింది. మరియు సర్పంచ్ పొలంలో చేపల చెరువు గుర్తించడం జరిగింది అని అన్నారు.

# గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులకు పుస్తకాల విరాళం

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, (విజన్ ఆంధ్ర) న్యూఢిల్లీకి చెందిన సుల్తాన్ చంద్ ద్రోపది దేవి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ బుక్ బ్యాంక్ స్కీం ద్వారా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతూ గిరిజన డిగ్రీ కళాశాలకు 2.30 లక్షల విలువైన పుస్తకాలను అందజేసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్, ఫిజిక్స్,కెమిస్ట్రీ ,మ్యాథమెటిక్స్ ,స్టాటిస్టిక్స్, ఎకనామిక్స్, సైన్స్ మరియు ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఇంగ్లీష్ ,హిందీ వంటి విషయాలకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా కళాశాల లైబ్రరీకి అందించబడ్డాయి. నూతన విద్యా విధానానికి అనుగుణంగా రూపొందించిన ఆధునిక పుస్తకాలు మన గిరిజన విద్యార్థులకు ఎంతో ఉపయోగపతాయన్నారు. ఈ పుస్తకాలను ఫౌండేషన్ విద్యా సహాయ కార్యక్రమంలో భాగంగా అందజేయగా ఇవి కళాశాలలోనే వివిధ సబ్జెక్టు విభాగాలను బలోపేతం

చేయడానికి ఉపయోగపడతాయి. విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా తమ విద్యా ప్రగతిని మరింత మెరుగుపరచుకోగలరు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం శివకృష్ణ ,అధ్యాపకులు లక్ష్మీ ప్రసన్న ,శిరీష ,రాజేష్, సురేందర్ ,లక్ష్మణ్ మొదలైన అధ్యాపకులు, లైబ్రేరియన్ ప్రవీణ్, విద్యార్థులు ఫౌండేషన్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర)శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...పాలిటెక్నిక్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్షణాలు ఎంచుకొని వాటి సాధన దిశగా అడుగులు వేయాలని తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు

## పర్యావరణ పరిరక్షణపై 'టెంపెస్ట్ అడ్వర్టైజింగ్'కు అవార్డులు




హైదరాబాద్, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : ప్రతిష్టాత్మకమైన ఐఏఏ ఆలివ్ క్రౌన్ అవార్డ్స్–26లో టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ 'ప్రెస్ అన్‌రిలీజ్' విభాగంలో రెండు అవార్డులను గెలుచుకున్నట్లు టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ ప్రతినిధులు వీపీ సంజయ్ షిండ్గీకర్, అభిషేక్ జానా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ పర్యావరణ హితం లేదా సుస్థిరత అనేది కేవలం మాటల్లో కాకుండా మన వ్యవస్థలు, వినియోగంలో భాగంగా ఉండాలనే కోణంలో ఈ సంస్థ తన ప్రత్యేకతను చాటుకుందని తెలిపారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల తనకున్న నిబద్ధతను టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ మరోసారి నిరూపించుకుందని చెప్పారు. 'ఏఐ ది వాటర్ డీమన్' అనే ప్రచారంతో గోల్డ్ మెడల్ గెలుచుకుందని తెలిపారు. కృత్రిమ మేధ లేదా ఏఐ వెనుక ఉన్న అసలు నిజాన్ని బయట పెట్టిందని తెలిపారు. సిల్వర్ మెడల్ గెలుచుకున్న రెండవ ప్రచారం 'సుర్మయి' చేపల సంఖ్య తగ్గిపోతున్న తీరును వివరించిందని తెలిపారు. ఈ విజయం ప్రకటనల పరిశ్రమలో వస్తున్న ఒక పెద్ద మార్పును సూచిస్తోందని అన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలను అరికట్టాలి




ఖమ్మం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర)సామాజిక బాధ్యత గా బాధ్యతగల పౌరులుగా మత్తు పదార్థాలను అరికట్టడంలో ముందుండాలని మంచుకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎం.ప్రియ అన్నారు. శుక్రవారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ–ఎన్.సి.సి ,ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మత్తుపదార్థాలవినియోగం, రవాణా లో సహకరించడం లాంటి సంఘ వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలాని కోరారు. దేశ సంపదైన యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్ , యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డా.మౌలానా కరీం, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.వీరన్న ,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్,ఎన్. ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా. పి.ధర్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీస్ తనిఖీలు పోలీస్ కమిషనర్

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర)నేరాల నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏటియం సెంటర్లు, బ్యాంకుల పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను, వాహనాలను తనిఖీ చేశారు. అదేవిదంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా ఇసుక, గంజాయి , రేషన్ బియ్యం వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. అదేవిధంగా మద్యం మత్తులో వాహనాలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథంలో డ్రంక్ అండ్ తనిఖీలు ముమ్మరం చేశారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు. దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చు : రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





శేరిలింగంపల్లి.ఏప్రిల్ 10: (విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవం లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా గారు పాల్గొని ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్ , హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ డాక్టర్ పూనం డిపిఓ అక్రమ్ మరియు అధికారులు సిబ్బంది విద్యార్థులు

## డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి





శేరిలింగంపల్లి. ఏప్రిల్ 10: (విజన్ ఆంధ్ర)అంబేద్కర్ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదు, ఆయన దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిభారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. బి.ఆర్.అంబేద్కర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ఈరోజు మియాపూర్ బస్ డిపో వద్ద ఆర్.టి.సి యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కాంతి కిరణ్,ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులు కాంచన కృష్ణ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ ఫౌండర్ థామస్, యూనియన్ సెక్రటరీ యాదయ్య, విజిలెన్స్ ఆఫీసర్ మహంకాళి, డిపో మేనేజర్ వెంకటేష్, డిపో సెక్రటరీ లక్ష్మయ్య , ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు నాగరాజు, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డా. బి.ఆర్ అంబేదర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు, అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సిద్ధాంతమని, ఆయన మనకు సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలను అందించిన మహనీయుడని , శిక్షణ పొందండి, పోరాడండి, సంఘటితమవండి అనే ఆయన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అపారమైనదని , అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు, ఆయన విగ్రహం ఒక శిల్పం కాదని, ఆయన ఆశయాలకు ప్రతీకని, ఆయన జీవితం దేశానికి ఆదర్శమని, అంత గొప్ప వ్యక్తిని ఓడగొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని,అనేక రకాలుగా వివక్షకు గురిచేశారన్నారు, దేశం మంతా ఒక్కటిగా ఉండాలనే ఆయనే సిద్ధాంతాలను అమలు చేస్తున్నది ఒక్క బీజేపీ మాత్రమేనని, మన కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే కాకుండా అత్యున్నత పురస్కారం భారతరత్న ఇచ్చి ఆయనకు గౌరవించిందన్నారు,2018 లో ఆగిపోయిన విగ్రహ ఆవిష్కరణ మరల ఈరోజు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, వేణు గోపాల్ యాదవ్, గణేష్, విజయేందర్, పద్మ, శ్రీనివాస్ యాదవ్, జె.శ్రీనివాస్, సురేష్, రాము, శ్రీనివాస్, చందు, ఆంజనేయులు, పట్టాభిరామ్, భాష శివా, మన్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నిధులపై బీజేపీ ఆరోపణలు హాస్యాస్పదం





నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 10,(విజన్ ఆంధ్రా);ముఖ్యమంత్రి నిధులు ఎమ్మెల్యే చోరువతో మంజూరు కాలేదు. నిర్మల్ పట్టణం అమృత్ 2 లోను ఎమ్మెల్యే ప్రమేయం లేదు ..రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ముఖ్యమంత్రి నిధులు కేటాయించారు. .బీజేపీ ధర్నాను ఖండించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు నిర్మల్ మున్సిపల్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని, తమ ఉనికి కాపాడుకునేందుకే ధర్నా చేపట్టారని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేటాయించిన 15 కోట్ల ప్రత్యేక నిధులపై బీజేపీ ఆరోపణలు హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ నిధులు ఎమ్మెల్యే చోరువతో మంజూరు కాలేదని ఈ నిధులు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో వార్డుల సమస్యలపై అవగాహన లేకుండా కేటాయించారు. అందుకు కొత్త పాలకవర్గం ఆ టెండర్లను రద్దుచేసి , వార్డు అవసరాన్ని బట్టి కేటాయించాలని నిర్ణయించిందన్నారు. అబద్దాలు ఆడేముందు అవగాహన తెచ్చుకొని బీజేపీ నాయకులు మాట్లాడాలని మండిపడ్డారు. నిర్మల్ పట్టణం అమృత్ 2 లో గుర్తించడంపై ఎమ్మెల్యే ప్రమేయం లేదని లక్ష పైన జనాభా ఉన్న వాటిని అమృత్ 1లో 90 వేల జనాభా ఉన్న అన్ని మున్సిపాలిటీలను అమృత్ 2 లో కేంద్రం గుర్తించిందని , అందుకు ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. నిర్మల్ పట్టణాన్ని అభివృద్ధిలో ముందుంచాలనే లక్ష్యంతో కొత్తపాలకవర్గం పనిచేస్తుంది, అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్దపు మాటలు, తప్పుడు ఆరోపణలతో కాలం గడుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కత్తి నరేందర్, గోపు గోపి, ఎస్పి రాజు, లక్కాకుల హరీష్, నాయకులు అడప పోశెట్టి,ఆకుల రామకృష్ణ, చైతన్య, చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి తప్పనిసరిగా యోగ చేయాలి. కలెక్టర్ రాహుల్ శర్మ

### యోగా సాధన ద్వారా శారీరకంగా మానసికంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఎస్పి సిరిశెట్టి సంకీర్త

భూపాలపల్లి జిల్లా 10 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య వారోత్సవం మరియు హోమియోపతి డేని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధాన పితామహుడు డా. క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యుయెల్ హానెమాన్ గారి 271వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వత్తిడి జయించడానికి యోగా అద్భుతమైన సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పక సాధన చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆయుష్ సేవలను ప్రజలకు మరింత చేరువచేయడాని ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు వత్తిడి లేని జీవనం సాగించేందుకు యోగా చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను వివరించారు. యోగ సెషన్ అనంతరం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు





నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విజయ లక్ష్మి, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమ్మరయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, ఆయుష్ జిల్లా వైద్య బృందం, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ కే టి పి గేటు ముందు కార్మికుల ధర్నా

### విద్యుత్ కార్మికుల పోరాటానికి బీజేపీ అండ. చందుపట్ల. కీర్తి రెడ్డి



భూపాలపల్లి జిల్లా 10 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)చెల్పూర్ కె టి పి పి .విద్యుత్ ఆర్టిసన్, అన్–మ్యాన్డ్ మరియు పీస్ రేట్ కార్మికుల న్యాయమైన సమస్యల సాధనకై నిర్వహిస్తున్న సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిషిధర్ రెడ్డి నేడు ప్రత్యక్షంగా హాజరై, కార్మికులతో కలిసి కూర్చొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ: చీకటిని తరిమి వెలుగులు నింపే విద్యుత్ కార్మికుల జీవితాల్లో ప్రభుత్వం చీకట్లు నింపడం అన్యాయం. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. కార్మికుల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సమస్యలు తీరని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాంప్రధాన డిమాండ్లు. విద్యుత్ సంస్థల్లో అర్హత కలిగిన ప్రతి ఆర్టిసన్ ఉద్యోగిని కన్వర్షన్ చేయాలి.ఇారాజుదీ సర్వీస్ రూల్స్ తక్షణమే అమలు చేయాలి. అన్–మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్లుగా విలీనం చేయాలి. 2016 కంటే ముందు నుండి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను గుర్తించాలి. జీవో నెం.11 ప్రకారం కనీస వేతనాలు & 2026ా=జ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కు కనీసం టెంట్ వేసుకోవడానికి కూడా పర్మిషన్ ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది అనంతరం కీర్తి రెడ్డి ఎస్ఓ తో నేరుగా మాట్లాడి పరిమిషన్ ఇవ్వాలని కోరడం జరిగింది రేపటి రోజు వరకు టెంటు వేయకపోతే మేమే దగ్గర ఉండి టెంటు వేయించి వారి న్యాయమైన డిమాండ్లు నెరవెరే వరకు వారికీ అన్నివిధాలా అండగా నిలుస్తాం అని కీర్తి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, బనగాని రాజశేఖర్, సాయి పటేల్ , జెడ్సన్, కంకణాల వంశీ, మొగిలి మనోహర్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు తప్పనిసరి

### నాణ్యత, శుభ్రతపై కలెక్టర్ అంకిత్ కఠిన ఆదేశాలు సిరిధాన్యాలకు ప్రాధాన్యం మహిళా సంఘాల ఉత్పత్తులకు ప్రోత్సాహం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర)ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలిస్తూ, నాణ్యత మరియు శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. క్యాంటీన్‌లో తయారవుతున్న వంటకాల వివరాలను నిర్వహణ సిబ్బందిని డిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులు, ప్రజలకు శుభ్రమైన మరియు నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆరోగ్యానికి మేలు చేసే సిరిధాన్యాలతో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి మిల్లెట్స్ వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా క్యాంటీన్ నిర్వహణ విధానం, నిర్వహణ కాలం వంటి అంశాలపై వివరాలు సేకరించిన కలెక్టర్, తాజా మరియు నాణ్యమైన ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఇక మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం






కల్లూరు,ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర )మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ పంచాయితీ లో గల అంగన్వాడీ కేంద్రం నందు పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది సిడిపివో నిర్మలా జ్యోతి మట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత మరియు 1000 రోజుల గురించి శిశు పాల ప్రాముఖ్యత గురించి 6 సంవత్సరాల పిల్లల లో జరిగే 85శాతం బాల్యదశ ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖమ్మంపాటి లక్ష్మీ మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ కార్యక్రమాలు అమలు బాగుందని. ఆరోగ్యలక్ష్మి కమిటీ ద్వార అందించే భోజనం తినాలని సూచించారు. అనంతరం సీడీపీవో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్స్ ఝాన్సీ, కమల కుమారి, మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర ) : భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పూడికతీత పనులను మే 15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మవారిపేటతో పాటు ఇతర ప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మోతె గ్రామం లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్

**- ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్,**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 10 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మోతె గ్రామం లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కొరకు 25 ఎకరాలలో నిర్మించతలపెట్టిన నిర్మాణనికి శంకస్థాపన చేసిన జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్, ప్రజా ప్రతినిధులు ,ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మోతె గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్, ఎంఎల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఒకే చోట చదువుకునే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులకు ఆధునిక తరగతి గదులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్యాంటీన్ సౌకర్యం, వసతి గృహాలు వంటి అన్ని సదుపాయాలతో ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నామని వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ విద్యా అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని అన్నారు.

## హిందూ బంధువులంతా ఏకం కావాలి

**- తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షులు శంకర స్వామీజీ**
**- జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి పి భాస్కర్ యోగి**
**- గడప లోపల కులం గడప బయట హిందువులం ప్రియ బంధువులం**
**- శారదా దయానిధి**



షాబాద్,ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : షాబాద్ మండల్ సర్దార్ నగర్ శివాలయ దేవాలయంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వక్తలు పి భాస్కర్ యోగి,జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత సంఘటన మంత్రి శంకర్ స్వామీజీ తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షులు,శారదా దయానిధి, భాస్కరయోగి,శంకర స్వామీజీలు మాట్లాడుతూ... అన్ని మతాలలో కెల్లా హిందూ మతం గొప్పదని వారు వివరించారు. హిందూ మతానికి ఉన్న చరిత్ర ఏ మతానికి లేదని తెలిపారు. ప్రతి ఒక్క హిందూ బంధువు హిందూ మత మూలాలను తెలుసుకోవాలని అన్నారు. గలీజ్ ఫారిన్ కల్చర్ ను వేడినాడి హిందూ మత గొప్పతనాన్ని కాపాడుకోవాలని అన్నారు. నర నరాల్లో ప్రవహిస్తున్న హిందూమత రక్తాన్ని కలుషితం చేయకూడదని గుర్తు చేశారు.హిందూ మతం గొప్పతనాన్ని తెలియజేయడానికే హిందూ సమ్మేళన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్రమైన భారతదేశం ప్రపంచంలోనే విశిష్టత కలిగినటువంటి,సనాతన ధర్మం కలిగినటువంటి హిందూ దేశం అని అన్నారు. ఈ దేశానికి పునాది హిందూ ధర్మం హిందూ సంస్కృతి వాటిని పరిరక్షించే వాళ్ళు, వాటిని పాటించే వాళ్ళు హిందువులు అని అన్నారు. ఈ దేశం బాగుపడాలన్న ఈ దేశం దిగజారి పోవాలన్నా దానికి కారకులు హిందువులే కానీ మరొకరు కారు అని అన్నారు. హిందూమతం బలపడి ఉండాలే హిందువులంతా సంఘటితమవ్వాలి సుసంపన్నమైన బల సంపన్నమైనటువంటి భారతదేశన్ని నిర్మించుకోవాలని అన్నారు.లవ్ జిహాదీ పేరుతో హిందూ అమ్మాయిలను మతమార్పిడి చేయడానికి ప్రయత్నిస్తున్న ద్రోహులను మట్టి పెట్టాలని అన్నారు. యువతరశీ హిందూ మత గొప్పతనాన్ని మూలాలను చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. హిందూ మతాన్ని కాపాడటంలో వెన్నుముక్కగా పనిచేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ గురించి కొంత సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన హిందూ ఉత్సవ సమితి సభ్యులు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని దిగ్విజయవంతం చేశారు.

## పెద్దపల్లిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం ప్రారంభం..

**- ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలి.**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,**



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-10(విజన్ ఆంధ్ర) : పెద్దపల్లి జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత ఆయుర్వేద, యునాని, హోమియోపతి (ఆయుష్) మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజూ 100 నుండి 120 మంది వరకు బయటి రోగులు వైద్య సేవలు పొందుతున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. ప్రజలు ఆయుర్వేద, యునాని, హోమియోపతి వంటి ప్రత్యామ్నాయ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ ఆయుష్ మందుల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గనులలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు

**- డీడీఎంఎస్ కమలేష్ చౌదరి.**



గోదావరిఖని ఏప్రిల్ -10(విజన్ ఆంధ్ర) : సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలోని టి.టి.సి లో శుక్రవారం జిఎం లలిత్ కుమార్ సూచనల మేరకు గనులలో విద్యుత్ భద్రత మరియు హెచ్.టి సబ్-స్టేషన్ల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హైదరాబాద్ డీడీఎంఎస్ కమలేష్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కమలేష్ చౌదరి మాట్లాడుతూ... గనుల్లో పనిచేసే సమయంలో విద్యుత్ ప్రమాదాలను ఎలా నివారించాలి, భద్రతా ప్రమాణాలను ఎలా కచ్చితంగా అమలు చేయాలి అనే అంశాలపై సవివరంగా వివరించారు. హైటెన్షన్ సబ్-స్టేషన్ల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటేనే ప్రమాద రహిత సింగరేణి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, టిటిసి మేనేజర్ అశోక్ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, డీజీఎంలతో పాటు వివిధ గనుల గ్రూప్ ఇంజనీర్లు, పిట్ ఇంజనీర్లు, సేఫ్టీ ఆఫీసర్లు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లు మరియు ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ దిశగా అంగన్‌వాడీ సేవలు

**- స్మార్ట్‌ఫోన్‌లతో సేవల్లో నాణ్యత పెంపు**
**- అంగన్‌వాడీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు**
**- 11,650కే పారదర్శకంగా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు**
**- త్వరలో 15 వేల పోస్టుల భర్తీ**
**- త్వరలో సిబ్బంది సంక్షేమంపై సానుకూల నిర్ణయం**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రికి స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయమైన కొమ్ము నృత్యంతో స్వాగతం అనంతరం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, విద్యా నమూనాలను పరిశీలించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను డిజిటల్ సాంకేతికతతో మరింత సమర్థవంతంగా మార్చడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారం డిజిటల్‌గా నమోదు చేయడం వల్ల పారదర్శకత, వేగం పెరుగుతుందని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని, ఓపెన్ టెండర్ విధానంలో ఒక్కో ఫోన్‌ను ₹11,650కే పొందగలిగామని మంత్రి తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 12 వేల భవనాల మంజూరు, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్, బ్రేక్‌ఫాస్ట్ పథకాల అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సుమారు ₹ కోట్లు విడుదల వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపుపై త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీతో అంగన్‌వాడీ సేవలు మరింత సమర్థవంతం అవుతాయని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీతో ఐసీడీఎస్ సేవలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 2061 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, విద్యుదీకరణ పనులు పూర్తి చేసి రాష్ట్రంలో ముందంజలో ఉన్నామని చెప్పారు. 197 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాలను జిల్లాలోఅధికారుల సమిష్టి కృషి తో పనిచేసి విజయవంతము చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అరైవ్ అలైవ్, రోడ్డు సేఫ్టీ కార్యక్రమాల పై జిల్లా ఎస్పీ స్నేహ మేహరా,అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్,ఇ. వెంకటాచారి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామా కమిటి , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన గుంతలు,పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు.ప్రమాదాల నివారణకు కృషి చేసిన వారిని గుర్తించి సన్మానించాలని సూచించారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్ పి స్నేహా మేహరా మాట్లాడుతూ జిల్లా లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి, సైన్ బోర్డ్స్, ఏర్పాటు పై పి పి టి ద్వారా వివరించారు. అలైవ్ అరైవ్ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి రోడ్డు సేఫ్టీ పై అవగాహనా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్ పి సి ఇ ఓ శ్రీధర్,డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి,డిపిఓ జయసుధ , జిల్లా విద్యాధికారి రేణుకా దేవి , ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్ రెడ్డి, పి ఆర్ ఉమేష్ కుమార్, వైద్యా ధికారి స్వర్ణ కుమారి, ఎన్ ఎచ్ ఐ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ లు, డి ఎస్ పి లు, సి ఐ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## కాంటాక్ట్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు బీజేపీ సంపూర్ణ మద్దతు

**- ఆర్టిజన్ల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదు**
**- బిజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి.**

గోదావరిఖని ఏప్రిల్-10(విజన్ ఆంధ్ర) : మల్యాలపల్లి సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరగా శుక్రవారం బీజేపీ మహిళా నేత కందుల సంధ్యారాణి సమ్మెకు సంఘీభావం ప్రకటించి కార్మికులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్రంలో అహర్నిశలు శ్రమిస్తున్న సుమారు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులను పాత ఏపీ సెబ్ నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించకుండా సెకండ్ గ్రేడ్ కార్మికులుగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. 1998 నుండి 2014 వరకు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ప్రస్తుత కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శించడం వారి శ్రమను అవమానించడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి పని చేస్తున్న ఆర్టిజన్లకు ఉద్యోగ భద్రత కల్పించడం పాలకుల బాధ్యత అని స్పష్టం చేశారు. కేవలం హామీలతో కాలయాపన చేయకుండా 12(3) ఒప్పందం ప్రకారం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ, రామగుండం గడ్డపై కార్మికుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని తెలిపారు. న్యాయం జరిగే వరకు అసెంబ్లీ నుండి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి,బండారి శ్యామ్ పటేల్,చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి,అల్చేరి గౌరీ శంకర్,శ్రీనివాస్,సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం

**- హామీ ఇచ్చి అమలు చేయని అధికారులు**
**- దళారిల చేతిలో నష్టపోతున్న రైతులు**



కారేపల్లి,ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : మొక్కజొన్న కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు.శనివారం ఆయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి మండలంలో పత్తి,మిర్చి పంట దెబ్బ తినడం వల్ల అత్యధికంగా రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీల చేతిలో ధర నష్టపోతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా కోపరేటివ్ సొసైటీ, స్వయం సహాయక సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత నెల 25 తేదీన సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టామని మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రాధాన్యతను తాసిల్దార్ కు మెమోరండం సమర్పించినట్లు తెలిపారు. సోమవారం మండల ప్రజావాణి గ్రీవెన్స్ లో సైతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి అర్జీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కేంద్రా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్వహిస్తున్నారని విమర్శించారు.తక్షణం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు

## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్,ఏప్రిల్10 :తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**-జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవర్చుకోవాలి.**

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నానని ఆయన చెప్పారు. కలెక్టర్, అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులు ఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, బీజేపీ నేత నాగురావు నామాజీ, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్కులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం జరగకుండా చూడాలి - జిల్లా కలెక్టర్ హేమావతి



సిద్ధిపేట జిల్లా ప్రతి నిధి 10 ఏప్రిల్ ద: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలహుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ లో భూమిని కోల్పోతున్న బాధితరైతులకుప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో టిజీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ లో వలన భూమి కోల్పోతున్న అక్కన్న పేట మండలం చౌటపల్లి , జనగామ, తోటపల్లి గ్రామాల రైతులతో భూ సేకరణ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. హుస్నాబాద్నియోజకవర్గంలో అక్కన్న పేట మండలంలో చౌటపల్లి , జనగాం, తోటపల్లి గ్రామాల్లో దాదాపు 124 ఎకరాలు భూమి టిజీఐఐసి కి అందించి ఇండస్ట్రియల్ పార్క్ గా అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపనతో ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి లభిస్తుందని ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి అందరూ సహకారం అవసరం అని తెలిపారు. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగమే మార్గం

**- కలెక్టర్ డా. సత్య శారద**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర ) : శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగమే మార్గమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ప్రజాపాలనప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ 5వ రోజు సందర్భంగా శుక్రవారం "ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవం" వేడుకలు ఖిలా వరంగల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద నిర్వహించిన యోగ ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా యోగ ఆసనాలు చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శామ్యూల్ హనుమాన్ (ఫాదర్ ఆఫ్ ఆయుష్) జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఖిలా వరంగల్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు, నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి, ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము, డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, నర్సులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ యునాని హోమియోపతి అందరికీ ఆరోగ్యం సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పిలుపు**



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 10 ఏప్రిల్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియో పతి వైద్య సేవలనువినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లాప్రజలకుపిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి అతి సమీపంలోని సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ సమీకృత ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి ఓపి వార్డులు మరియు మెడిసిన్ పంపిణీ కేంద్రంలోకి వెళ్ళి మెడిసిన్ తనికి చేశారు. మందులు ఇవ్వడమే కాకుండా వాటిని ఎలా వాడాలీ, ఆహారపు అలవాట్లు గూర్చి క్లుప్తంగా వివరించాలని డాక్టర్లను ఆదేశించారు. పలువురు రోగులతో మాట్లాడుతూ మోకాలి నొప్పులు, డైజేషన్ సమస్యలు ఇతరత్ర సమస్యలు ఉన్న ఈ ఆయుష్ లోనే వైద్యం చేయించుకోవాలని ఈ మందులు వాడితే పులుపు ఆహారానికి దూరంగా ఉండాలని, మొక్కజొన్న పజ్జోన్న గడ్కా మరియు రాగి జావా లాంటివి తాగితే దృఢంగా ఉంటారని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఒక్కో వారం ఒక్కో థీమ్తోకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ వారం హెల్త్ వీక్ కి కేటాయించిన సందర్భంగా ఆయుష్ వైద్యశాలలో ఉచిత ఆయుష్ మెగా వైద్య శిబిరం ద్వారా ప్రజలకు ఆయుర్వేదిక్, యునాని, హోమియో పతి వైద్య సేవల గూర్చి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆయుష్ వైద్యశాలలో ఆయుర్వేదిక్, యునాని, హోమియోపతి సేవలను చికిత్స మరియు ఉచితముగా మందులు అందించడం జరుగుతుందని జిల్లా కేంద్రం అతి సమీపంలో ఉన్నందున ఈ 50 పడకల ఆసుపత్రిలో 24/7 ఓపి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఈ ఆయుష్ కేంద్రంలో వైద్యం చేయించుకుంట తప్పకుండా నయమవుతుందని సూచించారు. ఈ కేంద్రంలో భవిష్యత్ లో అవసరం ఉన్నవారికి సర్జరీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ వైద్య శాలలో మెడిసిన్ ప్రకృతిలోదొరికేమూలికలతో తయారు చేస్తారు. కావునవైద్యంచేయించుకుంటే మందులు వాడితే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవనిసూచించారు. ఆయుష్ కేంద్రం లో చేస్తున్న వైద్యం గూర్చి విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కేంద్రం మరియు జిల్లా నలుమూలల నుండి వచ్చి వైద్యసేవలు ఉపయోగించుకోవాలని జిలా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేర్గ్ మంజుల రాజ్ నర్సు, ఆయుష్ ఆసుపత్రి సూపరిండెంట్ ఉమాదేవి, ఇతర డాక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు తేమ శాతం 17 శాతం కంటే ఎక్కువ ఉంటే, ధాన్యం ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాతనే ధాన్యం తీసుకొని రావాలని రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు ధాన్యం తీసుకొని వచ్చినపుడు వారి ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకలు ప్రతులను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ తో ఓ పి ఎం ఎస్ లో వివరాలు సరి చూసుకోవాలని, కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా "కౌలు రైతు ధ్రువీకరణ పత్రం" ఖచ్చితముగా సమర్పించాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ∞ అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్ లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఐకెపి 82, పిఎసిఎస్ 65, మెప్మా 5, ఎఫ్ పి ఓ ఏడు, ఎఎంసి ఒకటి మొత్తం 160 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 1800425000333/1967 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆరు చెక్ పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఎస్.పి.లింగయ్య, డి.ఆర్.డి.ఏ.మొగ్లప్ప, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, సైదులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువుగా పాలమూరు

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తాం

***- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా***



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : దక్షిణ తెలంగాణకు కేంద్ర బిందువుగా పాలమూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ రిఫరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి పాలన ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో స్వచ్ఛంద మెగా రక్త దాన శిబిరంను ప్రారంభించారు .పాత పాలమూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మహిళా స్వయం సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. మహబూబ్‌నగర్‌లో మెడికల్ సేవలు, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వ దృష్టి సారించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ ఈ నెల 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల లో భాగంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయుష్, హోమియోపతి, యునాని వైద్య శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు. అనంతరం మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను, మెడికల్ కాలేజీలో,నర్సింగ్ కాలేజీ లో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా కావలసిన మౌలిక సౌకర్యాల కల్పన,సమస్యలు గురించి వారి నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజ నర్సింహా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాను దక్షిణ తెలంగాణ వైద్య రంగానికి కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ సేవలతో రిఫరల్ ఆసుపత్రి గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. మెడికల్ కాలేజ్‌లో సీట్ల పెంపు, పీజీ కోర్సుల విస్తరణ, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయాలు, ఆడిటోరియం నిర్మాణం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్త టీచింగ్ హాస్పిటల్ భవనం పనులు త్వరలో పూర్తిచేసి, జూన్ నెలలో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, టీచింగ్ హాస్పిటల్ ప్రారంభంతో పాటు హాస్టల్స్ భవనం మరియు ఆడిటోరియం నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రికి అవసరమైన అదనపు మౌలిక సదుపాయాలను ప్రభుత్వం పూర్తిగా సమకూర్చుతుందని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌ను సూపర్ స్పెషాలిటీ మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దక్షిణ తెలంగాణలోని నారాయణపేట్, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు మహబూబ్‌నగర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రిఫరల్ సెంటర్‌గా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పార. ఇందులో భాగంగా ఎంఆర్ఐ వంటి ఆధునిక వైద్య సదుపాయాలను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావడం,సర్జరీలకు లిరోబోటిక్స్ వైద్య పరికరాలులి, లిఅత్యాధునిక ఆపరేషన్ థియేటర్,లి ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ రిట్రీవల్ సెంటర్, వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్ వంటి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. అలాగే, మెడికల్ కాలేజ్‌లో ప్రస్తుతం ఉన్న 21 విభాగాలకు అదనంగా మరో 14 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసి, హైదరాబాద్ లోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు ధీటుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ముఖ్యంగా సర్జికల్ విభాగాలను బలోపేతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. టీచింగ్ ఫ్యాకల్టీ కొరతను తీర్చేందుకు భారీగా నియామకాలు చేపడుతున్నామని, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఇప్పటికే 172 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామక ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. ప్రొఫెసర్ ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేస్తామని తెలిపారు. 2232 నర్స్ లను రాష్ట్రం లో కొత్తగా నియామకం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న 100 నుండి 150 పడకల సెకండరీ ఆసుపత్రులను కూడా బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని తెలిపారు. ప్రతి 30 నుండి 35 కిలోమీటర్ల పరిధిలో థర్డ్ లెవెల్ ట్రామా కేర్ సెంటర్లను, ప్రతి 25 కిలోమీటర్ల పరిధిలో ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.


సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, విద్యార్థులకు మెరుగైన మెడికల్ ఎడ్యుకేషన్ అందించడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తర్వాత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ ను సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య సేవలు,చికిత్స గురించి తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లియెన్నం శ్రీనివాస్ రెడ్డిలి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల అభివృద్ధి, అవసరమైన మానవ వనరుల సమీకరణలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వైద్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్‌లో మెడికల్ కాలేజ్ స్థాపనను ప్రస్తావిస్తూ, ఈ ఆసుపత్రికి మంత్రి గారికి ఏదో సంబంధం ఉందని ఆయన చెప్పారు. తాను గతంలో ఎమ్మెల్యేగా, శ్రీమతి లిడికె అరుణలి మంత్రిగా ఉండేవారు ఆ సమయంలో మెడికల్ కాలేజ్ అవసరాన్ని పలు మార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో సంబంధిత మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపి, ప్రపోజల్స్‌ను ముందుకు తీసుకెళ్లడంలో నాడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న లిదామోదర రాజనర్సింహలి కీలక పాత్ర ఉందని వివరించారు. మంత్రిగారి చొరవతోనే మహబూబ్‌నగర్‌లో మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి ఏర్పాటుకు దారి తీసిందని, దీంతో స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న మంత్రిగారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లిమహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలెట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ పాత పాలమూరు లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం హెల్త్ స్క్రీనింగ్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు.

ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో మహబూబ్ నగర్ రూరల్, భూత్పూర్, చిన్న చింతకుంట, దేవరకద్ర, హన్వాడ ఐదు మండలాలలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, జిల్లా కలెక్టర్ ఖుష్బు గుప్తా, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మేయర్ గుమ్మాల మమత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, 45 వ డివిజన్ కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, సాదతుల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా సంక్షేమ పథకాలు సాధ్యం .

**- ప్రజా ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలి.**

**- అనంతారం సర్పంచ్ కోర్సా రమేష్ .**





జూలూరుపాడు ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో గ్రామ ప్రజలను సమావేశపరిచి. ఉపాధి హామీ పనికి వెళ్లాలని ఉపాధి హామీ పథకం పేదల కు సంబంధించిన ప్రభుత్వ పథకాల ద్వారా కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని గ్రామ ప్రజలను కోరుతూ అవగాహన కల్పిస్తున్న అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి. ఈ సమావేశంలో వార్డు నెంబర్ చాట్ల రామనామం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి..

**- ఎలాంటి తప్పులు జరగకుండా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 10.జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్, విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు.శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జనాభా గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియపై ఆర్డీవోలు తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ విలేజ్ మ్యాప్స్ ఫైనలైజేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం అధికారులు ప్రక్రియ నిర్వహించాలని ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. 150 నుంచి 200 ఇండ్ల వరకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని 800 ఇండ్లకు ఒక బ్లాక్ గా విభజించాలన్నారు. ఈ ప్రక్రియపై పూర్తిస్థాయిలో ఎన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు తగిన శిక్షణ అందించాలన్నారు. పూర్తిస్థాయిలో వారిని సంసిద్ధులను చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు సాగుతుందన్నారు.. ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక దృష్టితో ఈ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఈ ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిపార్ట్మెంట్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు ఇన్చార్జి సిపిఓ రామ్ దత్తారెడ్డి డిపిఓ జగదీశ్వర్ తో పాటు తహసిల్దార్లు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- నేరాల నివారణకు ముందస్తు నిఘా అవసరం**
**- నైట్ పెట్రోలింగ్ ముమ్మరం.. అప్రమత్తతే నేరాల నివారణకు ఆయుధం**
**- ప్రజల విశ్వాసమే లక్ష్యంగా పనిచేయాలి పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర దిశానిర్దేశం**



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 10 (విజన్ఆంధ్ర) : యం. రాజేష్ చంద్ర శుక్రవారం బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది హాజరు (రోల్ కాల్), వారి క్రమశిక్షణ మరియు సమయపాలనను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాను చెబుతున్న సూచనలు సిబ్బందికి ఏ మేరకు అర్థమయ్యాయో కూడా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు మరియు ఫిర్యాదుదారుల పట్ల మానవీయ కోణంలో గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాలని ఎస్పీ గారు కోరారు. ప్రజల ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించి పరిష్కార దిశగా పనిచేయాలని స్పష్టం చేశారు. చివరగా, జిల్లాలో ఇటీవల జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో నిరంతర పెట్రోలింగ్, గస్తీ పెంచాలని, అనుమానితులపై నిశిత నిఘా ఉంచాలని బాన్సువాడ ఎస్.హెచ్.ఓ ని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడరాదని, ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ్ పక్షోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్10.పోషణ్ పక్షోత్సవాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో పోషణ్ పక్షం కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అధికారులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. చిన్నారులను ఫిజికల్ ఆక్టివిటీలో పార్టిసిపేట్ చేయించాలన్నారు. చిన్నారులకు హెల్త్ ఫుడ్ న్యూట్రిషన్ ఫుడ్ సమయానికి అందించాలన్నారు. వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు. ఈనెల తొమ్మిది నుంచి ప్రారంభమైన పోషణ్ పక్షం కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి డి ఐ ఓ సాజిదా సిడిపివోలు డిఆర్డిఏ మెప్మా విద్య హెల్త్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ లకు విద్య అందించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే



**దళితరత్న మబ్బు పరశురామ్**
**9703648173**

లింగాల గణపురం ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : సంఘ సంస్కర్త,మహాత్మ జ్యోతిరావు పూలే గారు 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పుణే నగరంలో జన్మించారు.ఆయన భారతదేశంలో ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా ప్రసిద్ధి పొందారు.సమాజంలో ఉన్న కులవ్యవస్థ,అసమానతలు,మహిళలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలే. పూలే గారు విద్య యొక్క ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకున్నారు. మొదటి గా పూలే గారు తన భార్య అయిన సావిత్రిబాయి పూలే గారికి విద్యనందించి,పూణే లో సతార పట్టణంలో 1848లో భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు.ఆ కాలంలో మహిళలకు విద్య ఇవ్వడం చాలా పెద్ద విషయం.ఆయన భార్య సావిత్రిబాయి పూలే గారు కూడా ఈ ఉద్యమంలో ఆయనకు తోడ్పడ్డారు. మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలోని గొప్ప సామాజిక సంస్కర్తలలో ఒకరు.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి,అందరికీ సమాన హక్కులు కల్పించాలని ఆయన జీవితమంతా కృషి చేశారు. పూలే గారు తన కులం కారణంగా అవమానించబడ్డారు.ఈ సంఘటన ఆయన జీవితాన్ని మార్చింది. సమాజంలో ఉన్న కుల వివక్షను తొలగించాలని నిర్ణయించుకున్నారు. దళితులు మరియు పేదల కోసం విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు. బాల్య వివాహాలు,సతి వంటి చెడు ఆచారాలకు వ్యతిరేకంగా పోరాడారు విధవల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేశారు.1873లో "సత్యశోధక సమాజ్" అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థ లక్ష్యాలు: కుల వివక్ష తొలగించడం, సమానత్వాన్ని ప్రోత్సహించడం, సాధారణ ప్రజలకు న్యాయం చేయడం. రచనలు జ్యోతిరావు పూలే గొప్ప రచయిత కూడా.ఆయన రాసిన ముఖ్య గ్రంథాలు: గులామ్ గిరి (+బశ్రీఖఎస్త్రఱతీఱ) కులవ్యవస్థపై తీవ్రమైన విమర్శ శేత్కర్యాచా ఆసుడ్ రైతుల సమస్యలపై గ్రంథం. జ్యోతిరావు పూలే గారు సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు. ఆయన కృషి వల్ల మహిళలు, దళితులు విద్య మరియు హక్కులను పొందగలిగారు. పూలే గారు "గులామగిరి" అనే పుస్తకం సమాజంలో ఉన్న అన్యాయాలను బహిర్గతం చేసింది. పూలే గారు ఎప్పుడూ పేదల కోసం,అణగారిన వర్గాల కోసం పోరాడారు. అందుకే ఆయనను "మహాత్మ" అని పిలిచారు. ఆయన సేవలు మన సమాజానికి చాలా గొప్పవి. 1890 నవంబర్ 28న ఆయన మరణించారు. కానీ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ఈరోజు కూడా మనకు మార్గదర్శకంగా ఉన్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్





శాలిగౌరారం ,ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమల రాయిని గూడెంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాడు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బిట్ల వరప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, మండల విద్యాధికారి మందుల సైదులు, ఏవో సౌమ్య శృతి, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, గోని వెంకటయ్య, తిరుమల రాయిని గూడెం సర్పంచ్ చాడ కవిత-సురేష్ రెడ్డి, శాలిగౌరారం సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ, ఉప సర్పంచ్ వడ్లకొండ వెంకన్న, వార్డు మెంబర్ మలగ అండాలు, చింత ధనుంజయ్, వేముల గోపీనాథ్, నూతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే వారిని బంధించే యత్నంలో కేంద్రం

**-ప్రజాస్వామిక వాదులపై ఎన్ఐఏ కేసులు ఉపసంహరించుకోవాలి**
**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర ) : ప్రశ్నించే వారిని నిర్బంధించి గొంతు నొక్కే ప్రయత్నంలో కేంద్రం పనిచేస్తుందని సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఆ క్రమంలోనే ప్రజాస్వామిక వాదులపై జాతీయ దర్యాప్తు సంస్థ చేత విచారణకు పిలిపించి కేసులు నమోదు చేస్తున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును విచారణకు పిలవడం ప్రజాస్వామికవాదుల గొంతు నొక్కడమేనన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించడం ప్రభుత్వ చట్ట వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యపర్చడం వామపక్ష వాదులుగా మా కర్తవ్యమని మా కర్తవ్య నిర్వహణను అడ్డుకునే అధికారం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. -అర్బన్ నక్సలైట్ పేరుతో దేశంలోని బిజెపి వ్యతిరేక ప్రజాస్వామిక వాదులను అరెస్టు చేసి జైళ్లలో ఉంచుతారా అని ఆయన ప్రశ్నించారు. మొన్నటి వరకు జై శ్రీరామ్ జై మోడీ అన్నవారే దేశభక్తులని చిత్రీకరించారని ఇప్పుడు ప్రశ్నించే వారికి అర్బన్ -నక్సలైట్ ముద్ర వేస్తారా అని హేమంతరావు ప్రశ్నించారు. సుదీర్ఘ కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో అనేక బెదిరింపులను, -నిర్బంధాలను చవిచూశామని కానీ అకారణంగా జాతీయ దర్యాప్తు సంస్థను విపక్ష నాయకులపైకి ఉసిగొల్పిన ఏకైక ప్రభుత్వం మోడీ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా సంక్షేమం కోసం, సమాజాభివృద్ధి కోసం కృషి చేసే వారి పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యంలోని భావస్వేచ్ఛ హక్కును హరించడమేనన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు, సంపన్న వర్గాలకు మాత్రం ఊడిగం చేస్తుందని ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. యుద్ధ నేపథ్యంలో దేశం ఒక సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుందని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ దేశంపై యుద్ధ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ మోడీ మౌనముద్రలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. మోడీ, ట్రంప్ ఒప్పందం భారతదేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుందని -ఆయన స్పష్టం చేశారు. సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై ఎన్ఐఏ నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామిక వాదులపై కేసులు నమోదు చేస్తే ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆల్ ఫైజ్ సొసైటీ అధ్యక్షుడి విజ్ఞప్తి**



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తమ సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశమైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు డిఏ పెంచినందుకు సంతోషంగా ఉందన్నారు. టీజీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. ఈ మేరకు తమ సంస్థ తరపున గ్రీవెన్స్ ద్వారా ప్రధానమంత్రి కార్యాలయం, ప్రధాన ప్రతిపక్ష నాయకుడి కార్యాలయం, తెలంగాణ సీఎం కార్యాలయానికి వినతి పత్రాలు పంపించినట్లు తెలిపారు.. తక్కువ జీతాలతో ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు (8) ఎనిమిది గంటల డ్యూటీ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ ఇంక్రిమెంట్ పెంచాలని, ఆర్టీసీ కార్మికులకు 2021-2025 (పీఆర్సీ) మరియు ఇతర బకాయిలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న ఆర్టీసీ కార్మికులను క్రమబద్ధీకరించాలని, ఆర్టీసీ కార్మిక సంఘాలను పునరుద్ధరించాలి, 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న కార్మికులకు పదోన్నతులు కల్పించాలని, తెలంగాణ ఆర్టీసీ కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. ఇది ఒక ప్రజా సేవా సంస్థ అని , కేంద్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్పొరేషన్ పన్నులన్నింటికీ మినహాయింపు ఇవ్వాలని వినతిలో కోరారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి మొహమ్మద్ యాకూబ్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం...దండ అశోక్ రెడ్డి



శాలిగౌరారం, ఏప్రిల్ 10, (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు దండ అశోక్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల ప్రజల చిరకాల కోరికైన శాలిగౌరారం నుండి అమ్మనబోలు రోడ్డు 16.2 కిలోమీటర్లకు గాను 45.60 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా శుక్రవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాల నుండి సరైన రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మంత్రి చొరవతో రోడ్డు సాంక్షన్ కావడం శుభ పరిణామని,ఈ రోడ్డు ద్వారా దాదాపు 150 గ్రామాలకు ప్రజలు రాకపోకలు సజావుగా జరిగే అవకాశాలు ఉన్నాయని, మండల ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదర్శంగా నిలిచిన జెడ్‌పీఎస్సెస్ పూర్వ విద్యార్థులు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) : రుద్రంపూర్ జెడ్‌పీఎస్సెస్ పాఠశాల 198485 మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరోసారి తమ సామాజిక బాధ్యతను చాటుతూ ఆదర్శంగా నిలిచారు. అప్పట్లో తమ తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, సింగరేణి సంస్థ సహకారంతో కలిసి 7వ తరగతి వరకు ఉన్న పాఠశాలను 10వ తరగతి వరకు హై స్కూల్‌గా అభివృద్ధి చేయించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి, 198485లో జెడ్‌పీఎస్సెస్ హై స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఆ మొదటి బ్యాచ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. అందులో మెరిట్ విద్యార్థి లింగాల భాస్కర్ రాష్ట్ర పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో 26వ ర్యాంకు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అనంతరం సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో అదనపు మేనేజర్ స్థాయిలో పనిచేసి సేవలందించాడు. అయితే అనారోగ్య కారణాలతో ఈ ఏడాది ఫిబ్రవరి 7న సేవలో ఉన్నప్పుడే ఆయన మరణించడం బాధాకరం. భాస్కర్ జ్ఞాపకార్థంగా పూర్వ విద్యార్థులు కలిసి తాము చదివిన రుద్రంపూర్ పాఠశాలకు మార్చ్ ఫాస్ట్ బ్యాండ్ పరికరాలు, బ్యాండ్ యూనిఫామ్ అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు భోజన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్కూల్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, భాస్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చివరగా భాస్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రావు, ప్రస్తుత హెడ్‌మాస్టర్ బాలాజీ, ఉపాధ్యాయులు లక్ష్మి, కవిత, గ్రామ పెద్దలు ఎండీ రజాక్, యాకయ్య, పూర్వ విద్యార్థులు సలిగంటి శ్రీనివాస్, చిలక రాజయ్య, షమీమ్ సుల్తాన, సుగుణ, త్రివేణి, ఆంజనేయులు, జి. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్, రమేష్, సత్తిరెడ్డి, చంద్రశేఖర్, శాంతికుమార్, నాగరాజు, నీలం వెంకటేశ్వర్లు, భాస్కర్ సతీమణి సరస్వతి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వీడియో పోటీ

**- ఉత్తమ వీడియోకు రూ.5,000 నగదు బహుమతి**
**- జిల్లా ఎస్పీ డి జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఏర్పాట్లపై వీడియో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు "ూతీతీఱఙవ ూశ్రీఱఙవ" అనే నినాదంతో జిల్లా పోలీసు శాఖ తరపున వీడియో పోటీ నిర్వహించబడుతున్నది. ఈ పోటీలో జిల్లాలోని ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించడంతో పాటు రోడ్డు భద్రతపై సమాజంలో అవగాహన పెంపొందించేందుకు సహకరించాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు రోడ్డు భద్రతకు సంబంధించిన సందేశంతో గరిష్టంగా 3 నిమిషాలు గల వీడియోను రూపొందించి, 14.04.2026 తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పెన్ డ్రైవ్‌లో గాని లేదా itcellmbnr@gmail.com మెయిల్ కి గానీ సమర్పించవలెను. ఈ పోటీలో ఉత్తమంగా ఎంపికైన వీడియోకు రూ. 5,000/- నగదు బహుమతి అందజేయబడును. సందేహాల కోసం సంప్రదించండి: ఐటీ సెల్ ఎస్సై రవి సెల్: 8712659358 ని సంప్రదించాలని తెలిపారు.

# మనం ధర్మం వైపు ఉంటే విజయం మన వైపుకు వస్తుంది.

**రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కరరావు.**



జూలూరుపాడు ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు అత్యంత ఉత్కంఠ భరితమైన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని ఎన్నికలలో గెలుపొంది కోర్టు నియమించిన అడ్వకేట్ కమిషనర్ చేతుల మీదగా గెలుపు ధృవీకరణ పత్రాన్ని అందుకున్న మన అందరి అభిమాన నాయకులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ ని రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, రాష్ట్ర మహాసభ నాయకులు వనమా విశ్వేశ్వరరావు లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.